క్లుప్తంగా

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ



విద్యార్థులకు కళ్లద్దాలు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ

బాడంగి: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో దృష్టి లోపంతో బాధపడుతున్న 18 మంది విద్యార్థులకు కళ్లద్దాలు మంగళవారం పంపిణీ చేశారు. వైఎస్సార్ కంటివెలుగు పథకం ద్వారా నేత్రవైద్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్స, కళ్లద్దాలు ప్రభుత్వం అందిస్తుండడం చాలా మంచి కార్యక్రమమని ప్రధానోపాధ్యాయుడు డి.సత్యనారాయణ తెలిపారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిత్యాన్నదానం ప్రారంభం



పేదలకు అన్నదానం చేస్తున్న దృశ్యం

సంతకవిటి: మండలంలోని మందరాడ గ్రామంలో గణపతి, సుబ్రహ్మణ్య, అయ్యప్ప, సత్యనారాయణస్వామి, షిర్డీసాయి, ముఖలింగేశ్వరస్వామి ఆలయాల సన్నిదానంలో నిత్యాన్నదాన కార్యక్రమం మంగళవారం ప్రారంభించారు. కార్తీకమాసం పురస్కరించుకుని, ప్రతిరోజూ 200 మంది పేదలకు అన్నదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వావిలపల్లి రామకృష్ణంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

రేగిడి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ అభివృద్ధి పనులపై మంగళవారం సమీక్ష నిర్వహించారు. మండల పరిషత్ ప్రత్యేకాధికారి ఎ.కల్యాణచక్రవర్తి మాట్లాడుతూ గ్రామాల వారీగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులు, వాటి స్థితిగతులపై సమీక్షించారు. నాడు–నేడు పనులపై జరిగిన సమీక్షలో ప్రస్తుతం నిర్మాణ దశలోని భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని, ప్రతీ గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్యామలాకుమారి, తహసీల్దార్ సుదర్శనరావు, ఎంఈవో ఎంవీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోగ్యం బాగుండాలని కోరుతూ స్థానిక ఫ్లైఓవర్ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల మంత్రికి శస్త్రచికిత్స జరిగి, ప్రస్తుతం కోలుకుంటుండగా ఆయన త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే భగవంతుడిని వేడుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలోని గాయత్రికాలనీలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో భక్తులు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ వాసులతో పాటు కొత్తవలస, రాజాం, పెనుబాక గ్రామాల నుంచి కూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి, స్వామికి పూజలు చేశారు.


నాణ్యమైన విద్యనందించాలి



శిక్షణ తరగతుల పరిశీలనలో డిప్యూటీ ఈవో బ్రహ్మాజీరావు

తెర్లాం: విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని బొబ్బిలి డిప్యూటీ ఈవో పి.బ్రహ్మాజీరావు సూచించారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ ఉపాధ్యాయులకు ఇస్తున్న ప్రత్యేక శిక్షణను మంగళవారం ఆయన పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించడంపై ఇస్తున్న ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ నేర్చుకున్న అంశాలకు అనుగుణంగా బోధించాలని తెలిపారు.

అఖండ దీపారాధన



రేగిడి: కార్తీక మాస పూజల్లో భాగంగా మండలంలోని వన్నలి గ్రామ శివాలయం వద్ద మంగళవారం అఖండ దీపారాధన చేపట్టారు. స్వస్తిక్, త్రిశూలం, లింగాకారంలో భక్తులు దీపాలు వెలిగించగా, వెలుగులో ఆయా ఆకృతులు చూపరులను ఆకట్టుకున్నాయి.

'యాత్ర'ను విజయవంతం చేయాలి

- జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



బొబ్బిలి: మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

బొబ్బిలి: పట్టణంలో ఈ నెల 23వ తేదీన జరగబోయే వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం సాయంత్రం స్థానిక పట్టణంలోని శ్రీకళాభారతి ఆడిటోరియంలో వార్డు సభ్యులు, మహిళలు, ఆర్పీలు, పార్టీ కార్యకర్తలతో సమావేశమైన ఆయన ఇప్పటివరకు పలుచోట్ల జరిగిన యాత్రకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి, జగనన్న సంక్షేమ పాలనకు మద్దతు తెలిపారన్నారు. అదే తరహాలో గురువారం ఇక్కడ జరిగే యాత్రకు కూడా అందరూ తరలిరావాలని, వైఎస్సార్ సీపీ సత్తా చాటాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమమే పరమావధిగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు, అన్ని ప్రాంతాలు బాగుండాలన్నదే సీఎం జగనన్న అభిమతమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా పారదర్శక పాలన కొనసాగుతోందన్నారు. ఆయా వ్యవస్థలను ఢిల్లీ, తమిళనాడు, కేరళ, తెలంగాణ రాష్ట్రాలు కూడా తమ రాష్ట్రాల్లో అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాయన్నారు. గతంలోని టీడీపీ పాలనకు ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలు గమనిస్తున్నారన్నారు. గతంలో ఏ ఒక్క పథకం కావాలన్నా, అభివృద్ధి పని జరగాలన్నా మండల కేంద్రాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సిన దుస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు అలా కాదని, గ్రామంలోని సచివాలయం ద్వారానే ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు, పథకాలు అందుతున్నాయన్నారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా జగనన్న ప్రభుత్వం పథకాలు అందజేస్తోందన్నారు. ఇప్పటివరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.2.57 లక్షల కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీనే గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యమిస్తోందన్నారు. రాజకీయ, పార్టీ పదవుల్లోనూ వైఎస్సార్ సీపీని నమ్ముకున్న వారికి సముచిత న్యాయం కల్పించడం జరుగుతోందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల వైఎస్సార్ సీపీ నాయకులతో జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు మంగళవారం సమావేశమై, ఈ నెల 23వ తేదీన బొబ్బిలిలో జరిగే వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం చేయడంపై దిశానిర్దేశం చేశారు. యాత్ర, సభ ఏర్పాట్లతో పాటు కార్యక్రమాలకు ఎంతమంది జనాభా వచ్చే అవకాశముందని అడిగి తెలుసుకున్నారు. ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని నేతలకు తెలిపారు.

సమసమాజ స్థాపనే ధ్యేయం..

బొబ్బిలి: సమసమాజ స్థాపనే ప్రభుత్వ ధ్యేయమని, అందుకే అన్ని ప్రాంతాలు, వర్గాల ప్రజల అభివృద్ధి ఆకాంక్షిస్తూ ప్రభుత్వ అనేకానేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్సీ, విప్ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఈ నెల 23వ తేదీన వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర నేపథ్యంలో స్థానిక కళాభారతి మున్సిపల్ ఆడిటోరియం వద్ద బహిరంగ సభకు చేస్తున్న ఏర్పాట్లను ఆయన ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్‌బాబులతో కలిసి మంగళవారం పరిశీలించారు. మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సభకు నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పెద్దఎత్తున ప్రజలు తరలిరావాలని కోరారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన కొనసాగిస్తున్న



బొబ్బిలి: సభ ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్సీ, విప్ అప్పిరెడ్డి, ఎంపీ బెల్లాన, ఎమ్మెల్యే శంబంగి, ఎమ్మెల్సీ పెనుమత్స తదితరులు

సీఎం జగనన్నకు మనమంతా అండగా నిలవాలని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభుత్వాన్ని ఆశీర్వదించి, మళ్లీ జగనన్నను సీఎం చేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు కోరారు.

రామభద్రపురం: బొబ్బిలిలో ఈ నెల 23వ తేదీన జరిగే సామాజిక సాధికార బస్సుయాత్రకు పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులంతా తరలిరావాలని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో యాత్రకు ప్రజాసేకరణపై జెడ్పీ చైర్మన్ దిశానిర్దేశం చేశారు. అనంతరం పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నాలుగున్నరేళ్లలో ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించడమే లక్ష్యంగా చేపడుతున్న ఈ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. రామభద్రపురంలో ప్రెస్‌మీట్ అనంతరం బైక్ ర్యాలీ, బస్సులతో బొబ్బిలి బయలుదేరాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు, పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మంనాయుడు, పాలసొసైటీ అధ్యక్షుడు చొక్కాపు రామకృష్ణ, మండల జేసీఎస్ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రాయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలతో..
ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు



కావలిలో ఇంటింటికీ వెళ్లి, సంక్షేమ పాలనను వివరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కంబాల జోగులు

సంతకవిటి: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మండలంలోని కావలి గ్రామంలో మంగళవారం పర్యటించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లిన ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించారు. ఏవైనా సమస్యలున్నా, అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే తెలియజేయాలన్నారు. ఈ క్రమంలో పలువురు ఆయన దృష్టికి తీసుకువచ్చిన చిన్నచిన్న సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తున్నారన్నారు. తన పాదయాత్రలో తెలుసుకున్న ప్రజల కష్టాలు తీరేలా ఎన్నికల మేనిఫెస్టోలో హామీలు పొందుపరిచి, వాటిని ఇప్పుడు నెరవేర్చారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలోని 99 శాతం హామీలు నెరవేర్చిన ఘనత ఆయనదేనన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే ప్రభుత్వ పథకాలు అందిస్తున్నారన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మంచిని చూసి, ఓర్వలేకనే ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. గతంలో వారు ఏం చేసేది లేక ఇప్పుడు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, అయితే వారి మాయమాటలు ప్రజలు నమ్మడం లేదన్నారు. ఎక్కడికి వెళ్లినా జగనన్నే మళ్లీ మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారని, ఇదే సంక్షేమ పాలన కొనసాగాలని అంటున్నారని అన్నారు. మరోసారి టీడీపీ ఓటమి ఖాయమని, వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీదే ఘనవిజయమన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఎస్.జగన్మోహనరావు, సర్పంచ్ రవీంద్ర, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ జి.స్వామినాయుడు, జి.ఎస్.పురం సర్పంచ్ పి.ఈశ్వరరావు, సిరిపురం సర్పంచ్ డోల తిరుపతి, జేసీఎస్ కన్వీనర్ ఆర్.రమేష్ నాయుడు, ఎంపీడీవో రవికుమార్ పాల్గొన్నారు.

'వెలుగు'లో ఆడిట్



రికార్డులు తనిఖీ చేస్తున్న ఆడిట్ అధికారులు

వంగర: స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం ఆడిట్ నిర్వహించారు. గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా సంఘాలకు మంజూరు చేసే వివిధ రకాల రుణాలు, వాటి చెల్లింపులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, అందులోని అంశాలను నిశితంగా ఆడిట్ అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఎంలు దధికుమార్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.



రాజాం సిటీ: రికార్డులు తనిఖీ చేస్తున్న ఆడిటర్లు

రాజాం సిటీ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని అన్ని పంచాయతీలకు సంబంధించి, జమా ఖర్చులపై మంగళవారం ఆడిట్ నిర్వహించారు. విజయనగరానికి చెందిన ఆడిటర్లు విజయలక్ష్మి, గీతాకావ్య పంచాయతీల వారీగా ఆడిట్ చేపట్టారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు సాధారణ నిధులకు సంబంధించిన ఖర్చులను పరిశీలించారు. వీటిపై నివేదికలను జిల్లా అధికారులకు అందించనున్నామన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

రేగిడి: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్య లభిస్తుందని, ప్రతిఒక్కరూ రోజువారీ తినే ఆహారంలో పౌష్టికాహారం ఉండేలా చూసుకోవాలని ఎంపీడీవో శ్యామలాకుమారి అన్నారు. మండలంలోని చాటాయివలస గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహార పదార్థాల ప్రదర్శనను ఆమె మంగళవారం సందర్శించి, కాసేపు మాట్లాడారు. రక్తహీనత బారినపడకుండా జాగ్రత్త వహించాలని గర్భిణులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యం కాపాడుకోవాలని, మీ ఆరోగ్యం బాగుంటేనే పిల్లల ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కరణం గోవిందరావు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శశికళ తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహార ప్రదర్శనను తిలకిస్తున్న అధికారులు

పక్కాగా కుల గణన చేపట్టాలి

బాడంగి: పక్కాగా కుల గణన చేపట్టాలని టీవోటీ జోల రాజేశ్వరరావు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో కుల గణన నిర్వహణపై సిబ్బందికి మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమం ఎలా చేయాలో దిశానిర్దేశం చేశారు. 1881లో బ్రిటిష్ హయాంలో తొలిసారిగా కుల గణన జరిగిందని, సామాజిక, ఆర్థికపరమైన తేడాలు లేకుండా ఉండేందుకు, వనరులను సమానంగా పంపిణీ చేసేందుకు ఈ కుల గణన ఉపయోగపడుతుందన్నారు. వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి, సంబంధిత యాప్‌లో వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. కుటుంబంలో 18 ఏళ్ల వయసు దాటిన వారందరి బయోమెట్రిక్ తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అజురఫీజాన్, ఎంపీడీవో ఆంజనేయులు, జెడ్పీటీసీ పెద్దింటి రామారావు, ఈవోపీఆర్‌డీ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజాం సిటీ: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో చేపట్టనున్న కుల గణనను పక్కాగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనీ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో వార్డు సచివాలయ సిబ్బందికి కుల గణనపై ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధి, నిబద్ధతతో పనిచేయాలని, ఈ కార్యక్రమం ద్వారా అర్హులందరికీ న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డీటీవీ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి: బొబ్బిలి, తెర్లాం మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో కుల గణన నిర్వహణపై అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.



రాజాంసిటీ: కుల గణన శిక్షణకు హాజరైన సచివాలయ సిబ్బంది

23న సామాజిక సాధికార బస్సుయాత్ర

రామభద్రపురం: బొబ్బిలి కళాభారతి ఆడిటోరియం వద్ద ఈ నెల 23వ తేదీన జరగనున్న వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయాలని ఎంపీపీ చొక్కాపు లక్ష్మణరావు కోరారు. ఇదే విషయమై పార్టీ మండల అధ్యక్షుడు అప్పికొండ లక్ష్మంనాయుడు, సచివాలయ కన్వీనర్ చింతల సింహాచలంనాయుడు తదితరులు కలిసి గ్రామాల్లో మంగళవారం పర్యటించి, బస్సుయాత్రపై ప్రచారం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి ఎంపీపీ మాట్లాడుతూ మండల కేంద్రం నుంచి ప్రారంభం కానున్న బస్సుయాత్రకు హాజరుకానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జెడ్పీ చైర్మన్‌కు ఘన స్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉండాలని, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రెస్‌మీట్ అనంతరం ఇక్కడ నుంచి 300 బైక్‌లతో ర్యాలీగా బొబ్బిలి వెళ్లేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు.

బహుమతుల ప్రదానం

రేగిడి: మండలంలోని ఉంగరాడమెట్ట వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన హస్తకళలు, చిత్రలేఖనం పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. క్రాఫ్ట్స్‌పై అవగాహన కల్పించడమే లక్ష్యంగా కేంద్ర జౌళీ మంత్రిత్వ శాఖ ఈ పోటీలు నిర్వహిస్తోందని, విద్యార్థులు కూడా తమదైన శైలిలో చిత్రాలు గీసి, నైపుణ్యం చాటుకుంటున్నారని ప్రిన్సిపాల్ బి.బుచ్చిరాజు తెలిపారు.

4 లీటర్ల సారా స్వాధీనం

సంతకవిటి: మండలంలోని పుల్లిట గ్రామంలో ఎస్ఈబీ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన కొప్పల నాగరాజు వద్ద ఉన్న 4 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, అతడిని అరెస్ట్ చేసినట్లు సీఐ బి.శ్రీధర్ తెలిపారు. దాడుల్లో ఎస్ఈబీ ఎస్ఐలు ఎస్.పిచ్చేశ్వరరావు, ఎం.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట

- 2023–24 ఆర్థిక సంవత్సరంలో రూ.157 కోట్ల స్త్రీనిధి రుణాలు ఇవ్వడమే లక్ష్యం
- స్త్రీనిధి ఏజీఎం ఎ.ఉమామహేశ్వరరావు



మాట్లాడుతున్న స్త్రీనిధి ఏజీఎం ఉమామహేశ్వరరావు

రామభద్రపురం: మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వెలుగు స్త్రీనిధి ఏజీఎం ఎ.ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో సీసీలు, వీవోలతో సమావేశమైన ఆయన మండలంలో ఎంతమందికి, ఎంతమేర స్త్రీనిధి రుణాలు అందజేశారు.. ఎంతమేర రుణ వసూళ్లు జరిగాయన్న అంశాలపై సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2023–24 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో రూ.157 కోట్ల స్త్రీనిధి రుణాలు ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. జిల్లాలో 26,649 మందికి రూ.157 కోట్ల రుణం ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటివరకు 15,617 మంది మహిళా సంఘాల సభ్యులకు రూ.108 కోట్ల స్త్రీనిధి రుణాలు ఇచ్చామన్నారు. 2024 మార్చిలోపు రుణ లక్ష్యం పూర్తి చేస్తామన్నారు. మహిళలు జీవనోపాధి మెరుగుపరుచుకునేందుకు ఈ రుణాలను ఉపయోగించుకోవాలన్నారు. చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. రుణాలు తీసుకున్న సభ్యులకు బీమా సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పించిందని, ఏ కారణం చేతనైనా రుణం తీసుకున్న వ్యక్తి మరణిస్తే వారికి రుణ భారం లేకుండా అప్పటివరకు ఉన్న మొత్తం రుణాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రుణ వసూళ్లను వేగవంతం చేయాలన్నారు. ఈ నెలాఖరు లోపు 99 నుంచి 100 శాతం వసూళ్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా కో–ఆర్డినేటర్ బి.రవికుమార్, హెచ్‌డీ ఏపీఎం కె.గీత, స్త్రీనిధి మేనేజర్ రమేష్, ఏపీఎం రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



రాజాం: సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కంబాల జోగులు

- వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే కంబాల జోగులు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్(ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే) కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సారధి గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాల బోర్డును మంగళవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్నసంక్షేమ పథకాలను వివరించారు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమాన్ని ఉరకలెత్తిస్తున్న ఘనత సీఎం జగనన్నదేనన్నారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ఆయన సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. దీంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యాయన్నారు. గతంలోని టీడీపీ పాలనకు, ఇప్పటి వైఎస్సార్ సీపీ పాలనకు ఉన్న స్పష్టమైన తేడాను ప్రజలే గమనిస్తున్నారన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు కూడా ఇంటింటికీ వెళ్లి, ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలును వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలన్నారు. ఇదే సంక్షేమ పాలన కొనసాగాలంటే మళ్లీ మళ్లీ జగనన్ననే సీఎం చేయాలని కోరారు. అనంతరం గ్రామ రోడ్డు పక్కన పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ రాజాం టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, నాయకులు దూబ గోపాలం, కిలారి శ్రీనివాసరావు, మోహన్, నల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రాజాం సిటీ: రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న సంక్షేమ పాలన కొనసాగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జెడ్పీటీసీ బండి నర్సింహులు, మండల కన్వీనర్ లావేటి రాజగోపాలనాయుడు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెనుబాక గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల బోర్డును వారు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతీ పేదవాడి కళ్లల్లో ఆనందం చూడాలన్నదే సీఎం జగనన్న ఆకాంక్ష అని, ఆ దిశగా ఆయన అనేక సంస్కరణలు, కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఎక్కడికి వెళ్లినా పార్టీకి, ముఖ్యమంత్రికి జనం జేజేలు పలుకుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ పార్టీ విజయమే లక్ష్యంగా అందరూ పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి బోడెమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు వాకముళ్ల చిన్నంనాయుడు, జేసీఎస్ కన్వీనర్ కామోదుల శ్రీరంగనాయుడు, బింగి సూర్యనారాయణ, ఈవోపీఆర్‌డీ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వంగర: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సంగాం గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ, పార్టీ మండల కన్వీనర్ కరణం సుదర్శనరావు కలిసి, మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలును పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులంతా ఇంటింటికీ వెళ్లి, వివరించాలని కోరారు.

బొబ్బిలి: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పట్టణంలోని సచివాలయం–13లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చోడిగంజి రమేష్‌నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం వారు ఈ నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును ఇంటింటికీ వెళ్లి, వివరించాలని పార్టీ శ్రేణులను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఇంటి గోపాలరావు, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ రాముద్రి సీతాదేవి, వార్డు కౌన్సిలర్ మరిపి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మెంటాడ: మండలంలోని చల్లపేట గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ పథకాల బోర్డును ఎంపీటీసీ సీహెచ్ సూర్యకుమారి ప్రారంభించి, కాసేపు మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి, నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం వివరించాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు తాడ్డి రామచంద్రరావు, పార్టీ మండల అధ్యక్షుడు రాయిపిల్లి రామారావు పాల్గొన్నారు.



బొబ్బిలి: సంక్షేమ పథకాల బోర్డు వద్ద మున్సిపల్ చైర్మన్ మురళీకృష్ణారావు తదితరులు



రాజాం సిటీ: పెనుబాకలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ నర్సింహులు తదితరులు



మెంటాడ: ప్రభుత్వ పథకాల బోర్డు ప్రారంభిస్తున్న ఎంపీటీసీ సూర్యకుమారి తదితరులు



వంగర: సంగాంలో వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సురేష్‌ముఖర్జీ తదితరులు

రూ.3.25 లక్షలతో సీసీ కాలువ నిర్మాణం



సీసీ కాలువ నిర్మిస్తున్న దృశ్యం

రాజాం: పట్టణంలోని మారుతీనగర్‌లో రూ.3.25 లక్షల వ్యయంతో సీసీ కాలువ నిర్మాణం మంగళవారం చేపట్టారు. ఈ పనులను ఏఈ పి.వెంకట్ మంగళవారం పరిశీలించి, నాణ్యతా ప్రమాణాల మేర పనులు చేపట్టాలని సూచించారు. 300 మీటర్ల పొడవునా ఈ నిర్మాణం చేసినట్లు తెలిపారు.

'హర్ దిల్ మే వైఎస్సార్–హమ్ సబ్ జగన్‌కే సాథ్'

బొబ్బిలి: హర్ దిల్ మే వైఎస్సార్–హమ్ సబ్ జగన్‌కే సాథ్(ప్రతీ ఒక్కరి గుండెల్లో వైఎస్సార్–మేమంతా జగన్ వెంటే) కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ప్రతీ మసీదును సందర్శించి, ముస్లింల అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని వివరిస్తున్నామని ముస్లిం మైనార్టీ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ హమీద్ అన్నారు. మంగళవారం స్థానిక పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ పాలనలో ముస్లింలకు జరిగిన అన్యాయాన్ని స్పష్టంగా చెబుతున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్ సీపీ వెంటే ఉండి, సీఎం జగన్‌కు అండగా నిలవాలని కోరుతున్నామన్నారు.